# లబ్ది పొంది ఉంటేనే వైసిపిని గెలిపించండి

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షే మ పథకాల వల్ల మీ కుటుంబాలకు లబ్ది చేకూరి మేలు జరిగితేనే తిరిగి వైసిపికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభ్యర్థించారు. బుధవారం స్థానిక 4వ వార్డ్ కౌన్సిలర్ వరుకుటి ఓబులరెడ్డి ఆధ్వర్యంలో 4వ వార్డు సచివాలయంలో సచివాలయ కన్వీనర్లు గృహసారధులతో ఏర్పాటు చేసిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 7న రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జగనన్నే మా భవి ష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మీకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి గత చంద్రబాబు పాలనకు నేటి జగన్ మోహన్‌రెడ్డి పాలనకు వ్యత్యాసాన్ని వివరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలియ కార్పొ రేషన్ చైర్పర్సన్ జింకా విజయలక్ష్మి నాలుగవ వార్డు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్ములదిన్నె సుధాకర్ మాదిగ కొండయ్య మాదిగ పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ప్రొద్దుటూరుకు చెందిన కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక బివిఎస్ హాలు ఎదురుగా బాలాజీ క్లాత్ మార్కెట్ దగ్గర ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే రాచ పల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవి సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన కొనిరెడ్డి ఫౌండేషన్ అధినేత కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డిని ఆయన అభినందించారు ఈ సందర్భంగా శివ చంద్రా రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా గత ఏడు సంవత్సరా లుగా మిత్రుడు బచ్చల సురేష్, స్వర్గీయ డాక్టర్ వైయస్సార్, కొనిరెడ్డి రామ చంద్రారెడ్డి జ్ఞాపకార్థము ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నా మన్నారు. కొండేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేమన్నారు చక్కటి మజ్జిగ మూడు రూపాయలకే అందించేందుకు ప్రయ త్నం చేస్తున్నామన్నారు పాదచారులకు ప్రయాణికులకు పట్టణ ప్రజలకు ఉప యోగకరంగా ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయ లక్ష్మి ప్రముఖ కథా రచయిత నరాల రామారెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు డిపోలో నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రొద్దుటూరుఅర్బన్ ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ఏపీ జేఏసీ అమరావతి పిలుపుమేరకు ప్రొద్దుటూరు డిపో నందు గత నెల తొమ్మిదో తేదీ నుండి ఈనెల 5వ తేదీ వరకు ఉద్యోగస్తులందరూ నల్ల బ్యాడ్జీలతో రోజు నిరసన తెలియజేయ డం జరిగినది. దీనిలో భాగంగా ప్రభుత్వం నుండి కొన్ని సమస్యలను పరిష్క రించుకోవడం జరిగినది. ఇంకా మిగిలిన సమస్యలు పరిష్కారం చేయవలనని ఈ నిరసన కార్యక్రమాలు చేయడం జరిగినదని డిపో సెక్రటరీ బీసీ శేఖర్, జోనల్ ట్రెజరర్ పిఎన్వి రెడ్డి, ఆర్వికె రెడ్డి, వంశి, ఆర్డి బాబు, సుబ్బయ్య, గ్యారేజ్ కార్యదర్శి శివ, శంకర్ రెడ్డి, మక్బూల్, శ్రీను పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం

పెద్దతిప్పసముద్రం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



పెద్ద తిప్ప సముద్రం మండలంలోని కందుకూరు పంచాయతీ గ్రామంలో వెలిసిన సీతారాముల కళ్యాణం బుధవారం రోజున అత్యంత వైభ వంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు కరణం ప్రకాష్ రావు తెలిపారు. ప్రతి ఏడాదిలాగే ఆలయాన్ని అన్ని రకాలుగా అందంగా అలంకరించామని సీతారాముల కళ్యాణ వేదికను వివిధ రకాల పూలతో సుందరంగా అలంక రించామని ఆయన తెలిపారు. అక్కడకు చేరిన భక్తులకు అన్ని వసతులను ఏర్పాటు చేశామన్నారు. సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా ముఖ్య అతి థులుగా పిటిఎం ఇంచార్జ్ తహసిల్దార్ విద్యాసాగర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బుధవారం రాత్రి నుంచి భజన బృందాలు కోలాటల నడుమ కందుకూరు గ్రామంలో పురవీధుల్లో ఊరేగిం పుగా వెళుతూ స్థానికలతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకుని ముక్కులను చెల్లించుకుంటారని ఆలయ నిర్వహకులు కరణం ప్రకాశరావు తెలిపారు.

# హైకోర్టు మాజీ జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డికి ఘన స్వాగతం

పెద్దతిప్ప సముద్రం ఏప్రిల్ 5, ప్రభాతవార్త



పెద్ద తిప్ప సముద్రం మండలం లోని టి. సదుం పంచాయతీకి చెందిన చెన్న రాయినిపల్లి గ్రామంలో బుధవారం రోజున పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర లోకాయుక్త ఉమ్మడి హైకోర్టు మాజీ జస్టిస్ లక్ష్మణ్ రెడ్డి కు పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు లాంచనంగా స్వాగతం పలికారు. అనంతరం పిటిఎం ఇంచార్జ్ తాసిల్దార్ విద్యాసాగర్ తో పాటు ఆర్.ఐ.అనిషా. వీఆర్వో వరదరాజులు. మర్యాదపూర్వకంగా స్వాగతం పలుకుతూ పుష్పాల కుచ్చును అందజేసి దుశ్శాలువులతో రాష్ట్ర లోకాయుక్త ఉమ్మడి హైకోర్టు మాజీ జస్టిస్ లక్ష్మణ్ రెడ్డి కు సన్మానించారు.వీరితోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి. మనోజ్ జయంత్ రెడ్డి. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 11వ బెటాలియన్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

సిద్దవటం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



మండలంలోని 11వ బెటాలియన్‌లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుక లను ఏపీఎస్‌పీ 11వ బెటాలియన్ కమాండెంట్ ఎన్.శ్రీనివాసరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరిచిపోలేనిదని స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉప ప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు కె.వెంకటరెడ్డి, పీఎన్.డి.ప్రసాద్, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# జగ్జీవన్‌రామ్‌కు 116వ జయంతి వేడుకలు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సంద ర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ సాంఘిక సంస్కరణల కోసం రాజకీయ ప్రాతినిధ్యం వహించిన గొప్ప మేధావి జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఉప ప్రధాని హోదాలో రాజ్యాంగాన్ని పరిరక్షించిన వ్యక్తిగా చరిత్ర పుటల్లో నిలిచారని ఆయన సేవలను వివరించారు.

# ప్రజల సంక్షేమం, అభివృద్ధే జగనన్న లక్ష్యం

## రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:




ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయం గా సీఎం జగన్ పని చేస్తున్నారని వైఎస్ ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నా రు. బుధవారం లక్కిరెడ్డిపల్లెలో మండలంలోని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి అధ్య క్షతన స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత సదస్సులో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతు అలుపెరగని పాదయాత్రలో అక్క చెల్లెమ్మలకు జగనన్న ఇచ్చిన హామీ నేడు మూడు విడతలకు కార్యరూపం దాల్చిందన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలను లక్షాదికారులుగా చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అందులో భాగంగా మహిళల్లో మార్పు చెందాలని వైఎస్ఆర్ చేయూత ద్వారా రూ.18,750 ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రతి మహిళా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసు కొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కుట్టుమిషన్ తదితర రంగాలలో శిక్షణ పొందాలని ఆయన సూచించారు. అనంతరం రూ.3.8 కోట్లు విలువ చేసే మెగా చెక్‌ను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుబ్బరాయుడు, ఎంపీటీసీలు లక్ష్మీ నారా యణ, శంకర్ నాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచులు సిద్ధక నాగిరెడ్డి, రమణ, జనార్ధన్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ రాజారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నర సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీపీలు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు సుబ్బరాజు, రవి, రమణ, జనార్ధన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు టీడీపీ చేసింది శూన్యం

## – వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:

అణగారిన, దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు తెదేపా చేసింది శూన్యమని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్ విమర్శించారు. బుధవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ప్రజా సమస్యలపై కాకుండా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడానికి పాదయాత్ర చేస్తున్నట్లుం దన్నారు. వ్యక్తిగత విమర్శలు చేస్తూ స్టంట్ షో నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వారి సామాజిక వర్గానికి సంబంధించిన వారికి తప్ప మరెవరికి మేలు చేయలేదన్నారు. ఎవరితో పొత్తు పెట్టుకోకుండా ఎన్ని కల్లో పోటీ చేసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.

# హిందువులు ధర్మకర్తగా ఉన్న దర్గాకు ప్రభుత్వ గుర్తింపు

## – తెదేపా మాజీ రాష్ట్ర కార్యదర్శి కాశీబట్ల సత్య సాయినాథ్‌శర్మ

కమలాపురం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణంలో హిందు ముస్లింల ఐక్యతకు ప్రతీకగా వెలసిన దర్గా ఏ గఫారియా ఖాదరియా దర్గాకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు రావడం హర్షణీయ మని తెలుగునాడు ప్రజా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ అన్నారు. బుధవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ప్రొద్దుటూరుకు చెందిన నామా నాగయ్యశ్రేష్టి కుటుంబీకులు ధర్మకర్తలుగా పట్టణంలోని హిందు వులు దర్గా నిర్మాణం చేశారన్నారు. కమలా పురం దర్గాకు ప్రభుత్వ గుర్తింపు ఇచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సాయినాథ్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు. కమలాపురం పట్టణంలో ఎంతో చారిత్రాత్మకంగా ఉన్న దర్గాకు ప్రభుత్వ గుర్తింపు రావడం ఉరుసు ఉత్సవాలకు ప్రభుత్వ లాంఛ నాలు ప్రొటోకాల్ నిబంధనలు ప్రకారం ఏర్పాటు చేయడం అభినంద నీయ మన్నారు. ఉరుసు ఉత్సవాలను ఈ ప్రాంతంలోని హిందూ ముస్లింలు అందరూ సమైక్యంగా పండగలాగా జరుపుకోవ డం గత అనేక దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తోందన్నారు. దర్గాకు ప్రభుత్వ గుర్తింపు రావడానికి కృషి చేసిన హజరత్ ఫైజల్ గఫార్ షాఖాద్రి, వారి సోదరులు ఇస్మాయిల్‌ను అభినందించారు.

# సామాజిక విప్లవ యోధుడు జగ్జీవన్‌రామ్

## ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి

సంబేపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



ఒక వైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరో వైపు సామాజిక సమానత్వం కోసం అలుపెరగని సమరం సాగించి సామాజిక విప్లవ యోధుడుగా బాబూ జగ్జీవన్‌రామ్ అని ప్రధానోపా ధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. ఆయన జయంతి వేడుకలను బుధవారం ఉదయం పాఠశాలలో ఘనం గా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. దళిత ప్రజలందరూ ఐకమత్యంతో కలిసి విద్యను ఆయుధంగా మలచుకొని ఆర్థిక స్వావ లంబన సాధించడం, ఆత్మగౌరవంతో బతకటానికి కృషి చేయడమే ఆయన కు జాతి సమర్పించే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్వారకానగర్‌లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజక వర్గ పరిధిలోని గోపవరం పంచాయతీ ద్వారకానగర్ కాలనీలో నిర్వహించిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్య క్రమంలో ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబు రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, కుప్పిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ద్వారకా నగర్ కిట్టు, ద్వారకనాథ్ రెడ్డి, వెంకట కృష్ణ యాదవ్, మానా పెద్దన్న, ఓబుల్ రెడ్డి, కుల్లాయ రెడ్డి, లింగారెడ్డి, కృష్ణారెడ్డి, గంగా సుధాకర్, వెంకటకృష్ణ, సుబ్బారెడ్డి మార్తల వీర ప్రతాపరెడ్డి, మెంబర్ రమణ, నాగరాజు, ద్వారక నగర్ భరత్ రెడ్డి, ప్రొద్దుటూరు లీగల్ అధ్యక్షుడు వినోద్ కుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# పథకాలను ప్రజలకు వివరించండి

## వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల చేకూరిన లబ్ధి ని ప్రజలకు వివరిస్తూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వైసిపి రాష్ట్ర అద నపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు బుధవారం ఒకటవ వార్డు పరిధిలోని ఒకటవ సచివా లయంలో వాడు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు గృహ సారధులతో ఏర్పా టు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత టిడిపి ప్రభుత్వ మోస పూరిత పాలనకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వానికి గల వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలన్నారు కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు ఇన్చార్జ్ కాకర్ల నాగశేషారెడ్డి వైసీపీ నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి సంజీవ్ కర్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

## – నీలి శ్రీనివాసరావు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



సమ సమాజ స్థాపన అన్నది బాబు జగ్జీవన్‌రామ్ ఆశయమని రాహుల్ గాంధీ ఆశయం కూడా సమసమాజ స్థాపన అని భారత్ జోడో యాత్రలో దీని కోసమే రాహుల్ కృషి చేశాడని కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మహవీర్ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాలులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబుజగ్జీవన్ రామ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పని చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ భాస్క ర్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, జిల్లా మహిళా అధ్యక్షులు శ్యామలాదేవి, లేబర్‌సెల్ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, ఎన్ఎస్‌యుఐ. జిల్లా అధ్యక్షుడు మామిళ్లబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, గంగాధర్, ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మధురెడ్డి, నగర బీసీ అధ్యక్షుడు వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల కట్టడికే సీఎం వర్కుషాప్

## – తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



వైకాపా ఎమ్మెల్యేలు పారిపోకుండా కట్టడి చేసేందుకే సీఎం జగన్ మోహన్ రెడ్డి వర్కు షాపు నిర్వహించారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాస రెడ్డి అన్నారు. కడప నగరంలోని గాయత్రి టవర్స్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్ నాలుగు సంవత్సరాలలో 7.5లక్షల కోట్లు అప్పులు చేసి కూడా 1వ తేదీ జీతాలు ఇచ్చే పరిస్థితి నుంచి బయటకు రాలేకున్నారన్నారు. వైఎస్ఆర్‌కు రూ.6,500 కోట్లు బటన్ నొక్కి ప్రారంభించి గొప్పలు చెప్పుకున్నారన్నారు. ఈ నాలుగేళ్లలో ఎన్ని ఉద్యోగాలు, ఎన్ని నోటిఫి కేషన్లు విడుదల చేశారో చెప్పాలి అని డిమాండ్ చేశారు. కొత్త ఆర్థిక సంవ త్సరాన్ని సీఎం మాత్రం అప్పులతో మొదలు పెట్టారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సంద ర్భంగా బుధవారం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి ఆయ న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుజగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల వారికి చేసిన సేవలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీ సురేష్, టీడీపీ స్టేట్ క్రిస్టియన్ వైస్‌ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# కెరీర్ గైడెన్స్, ఎడ్యుకేషన్ ఫెయిర్‌పై అవగాహన సదస్సు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:

ఈనెల 8, 9 తేదీల్లో కడప నగరం మద్రాసు రోడ్డులోని వైఎస్ఆర్ ఆడిటోరి యంలో చెన్నై, తెలుగు స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పో ఎడ్యుకేషన్ ఫెయిర్‌పై అవగాహన సదస్సు నిర్వ హిస్తున్నామని చెన్నై తెలుగు స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యా ర్థులు కోర్సు పూర్తయిన తరువాత ఏ కోర్సులో చేరితే ఉద్యోగ అవకాశాలు కలుగు తాయో వివరించడం జరుగుతుందన్నారు. శని, ఆదివారాల్లో జరిగే సదస్సులో ఉదయం 9 నుంచి సాయంత్రం 7 వరకు జరుగుతాయన్నారు. ఈ సదస్సుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరై సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ హెల్ప్‌లైన్ కొరకు 9515181140, 7287828659 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో రామిరెడ్డి, సాయి చైతన్య, అర్జున్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అధినేత ఎన్.వి.రమణారెడ్డి పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు డా.జగ్జీవన్‌రామ్

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



ఒక వైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే సామాజిక కోసం పోరాడి వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీ వన్ రామ్ అని ఏపీ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మచ్చయ్యగారి నాగమల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక కాగితాల పెంటలోని బీసీ ఐక్యవేదిక కార్యాలయంలో డా.బాబూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగ మల్లేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. కార్యక్రమంలో ఏపీ రాబీసీ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.గోపాల్, రాష్ట్రట్రెజరర్ ఎస్.ఆంజనేయులు, జిల్లా అధ్య క్షులు గోచి ఎల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షులు శివశంకర్, సలహాదారులు సి.వీర భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణోత్సవం

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



శ్రీరామ నవమి పురస్కరించుకొని లక్కిరెడ్డిపల్లెలోని సీతారామాలయంలో అర్చకులు నారాయణస్వామిచే సీతారా ముల లక్ష్మణ ఆంజనేయ స్వాముల క్షీరా భిషేకం చేసి పూజలు నిర్వహించారు భక్తులు సీతారాములకు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి దంపతులు కృష్ణ చైతన్య నవ దంపతులు ఆధ్వర్యంలో కల్యాణోత్స వం ఘనంగా నిర్వహించారు. పానకం, పెసరపప్పు, లడ్డు ప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు. రాత్రి వేళల్లో సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వాములను పురవీధులలో ఊరేగింపు చేశారు. ఉపాధ్యాయుడు సురేష్ అమృతవల్లి దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గురుస్వామి వెంకటరమణ పానకం పెసరపప్పు, లడ్డు అందించారు. నల్లబల్లి శ్రీనివాసులు, సూర్యుడు నాయక్, లక్ష్మీ నరసింహ రాజు, రామాంజనేయులు, వెంకటకృష్ణయ్య, అద్దాల శీను కృష్ణమూర్తి నాయక్ పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు విజయవంతం చేయండి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఈనెల 7న తలపెట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని సచివాలయ కన్వీనర్లు ఇన్చార్జ్ కాకర్ల నాగశేషారెడ్డి పిలుపునిచ్చారు బుధవారం 36 వ వార్డు 45వ సచివాలయ పరిధిలోని సచివాలయ కన్వీనర్లు గృహ సారధులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఇళ్లకు వెళ్లి గత టిడిపి ప్రభుత్వ పాలనకు ప్రస్తుత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు గల వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిం చాలన్నారు మీ కుటుంబంలో పథకాల వల్ల లబ్ది చేకూరి మేలు జరిగి ఉంటేనే తిరిగి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఆశీర్వ దించాలని విజ్ఞప్తి చేయాలన్నారు కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఆధారంగా కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి సౌరి సుభాష్ రెడ్డి సంజీవ్ కర్ణ సచివాలయ కన్వీనర్‌లు గృహ సారథులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

ఖాజీపేట ఏప్రిల్ 5, ప్రభాతవార్త



భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు ఖాజీపేట సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గున్నం పాటి వెంకటరమణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వెంకటరమణ మాట్లాడుతూ దేశ మాజీ ప్రధానిగా దళిత జాతి కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ఈతరం దళిత బిడ్డలు కృషి చేయాలని ఆయన అన్నారు. అనం తరం విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు గున్నం పాటి వెంకటరమణ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ వెంకటరమణ, సిఐటియు నారాయణ, ఎస్ఎఫ్ఐ మం డల అధ్యక్షుడు రవివర్మ, హాస్టల్ వార్డెన్‌లు బాబు, రమణ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటానికి సిద్ధం

మైదుకూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి టిపి మునెయ్య ఆధ్వ ర్యంలో మైదుకూరు డిపోలో మంగళ వారం రాత్రి నిరసన చేపట్టా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీ అమరా వతి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మైదుకూరు డిపో లో మాకు రావలసిన బకాయిలకు గత నెల తొమ్మిదవ తేది నుండి మంగళవారం వరకు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరై మా న్యాయమైన సమస్యలపై నిరసన తెలిపిన కానీ ప్రభుత్వం పరిష్కారం చేసే విధంగా చర్య చూపనందున ఏపీ అమరావతి జేఏసీ రాష్ట్ర కమిటీ ఏ పిలుపునిచ్చిన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలొ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణ యోధుడు జగ్జీవన్‌రామ్

## ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



స్థానిక శ్రీరాములపేట లోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో బుధవారం బాబుజగ్జీవన్ రావ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్య క్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత వారి సేవలను గురించి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రెండేళ్ళు జైలు శిక్ష అనుభవించారు. విద్యార్థి దశ నుంచే సంఘ సంస్కణ భావాలు కలవాడు. చిన్న వయసు లోనే రాజకీయ దురం ధరుడిగా మనదేశంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నిస్వార్థపరుడు బాబు జగ్జీవన్ రావు. కార్య క్రమంలోరాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కంచర్ల విజయ మోహన్ రెడ్డి, విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు కోటా ఓబుల్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రుగ్మతలకు యోగా చక్కటి పరిష్కారం : డాక్టర్ కాత్య

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మహిళల అంతర్గత, బహి ర్గత రుగ్మతలు దూరం చేయ డానికి యోగా చక్కటి పరిష్కార మవుతుందని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కాత్య పేర్కొన్నారు. ప్రొద్దు టూరులోని శ్రీకృష్ణ గీతాశ్రమంలో బుధవారం సంస్కృతి, వివేకానంద యోగ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రారంభించిన మహిళలకు ఉచిత వేసవి యోగా శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యోగా ప్రతి ఒక్కరికి అవసరమని అందులోనూ మహిళల రుగ్మతలను దూరం చేయ డానికి యోగాను మించిన చికిత్స వేరొకటి లేదన్నారు. డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మానసిక సమస్యలను అధిగమించడా నికి యోగా ఆయుధంగా ఉపయోగపడుతుందని చెప్పారు. ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ యోగా ఒక ఉత్తమ వ్యసనమని, యోగా ను చేయడం ప్రారంభిస్తే అది మనల్ని ఆరోగ్యవంతులుగా చేస్తుం దని చెప్పారు. కావున ప్రతి ఒక్కరూ యోగాను క్రమం తప్ప కుండా చేస్తూ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. సభాధ్యక్షులు, ప్రముఖ యోగా గురువు నరేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు యోగా నేర్చుకోవడం వలన కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. యోగా గురువులు మనోహర్, ముని శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ఆసన, ప్రాణాయామను సాధన చేయించారు. కార్యక్రమం లో నిర్వాహకులు రవిశంకర్ రెడ్డి, కోటా ఓబులరెడ్డి, రమేష్, డాక్టర్ మధుసూదన్ బాబు, డాక్టర్ కూరపాటి శ్రీనివాసరెడ్డి, వ్యాయామోపా ధ్యాయులు శ్రీనివాసులు, బోగా గంగాధర్, మురళి పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

ముద్దనూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ముద్దనూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరిగాయి. ముద్ద నూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లను అర్పించడం జరి గింది. అనంతరం వైఎస్ ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడని, గొప్ప సంఘసంస్కర్త, అని గొప్ప రాజకీయ వేత్తని, ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడడం జరిగింది. కార్యక్రమంలో పలు వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



నగరంలోని మహవీర్ సర్కిల్‌లో శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారికి ఆశా జ్యోతి బాబు జగ్జీవన్ అని కొని యాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మధురెడ్డి, రాష్ట్ర ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్లబాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుళాయన్న, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, జిల్లా కార్యదర్శి గంగాధర్, 5వ డివిజన్ నాయకులు బండి ప్రకాశం పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి జగ్జీవన్‌రామ్

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:



బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి జగ్జీవన్ రామ్ అని తెదేపా కడప నియో జకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన జగ్జీన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, బుర్రి రెడ్డయ్య యాదవ్, కొండ్రెడ్డి జనార్దన్‌రెడ్డి, కొండాసుబ్బయ్య, జలతోటి జయ కుమార్, రాఘవ, జయశేఖర్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, రమేష్ బాబు, నాదెళ్ల దస్తగిరి, ప్రణతి పాల్గొన్నారు.

